# భూ భారతి చట్టం
# చారిత్రాత్మకం




**కట్టంగూర్, నవభూమి :** ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం చారిత్రాత్మకమని, అది రైతుల భూములకు రక్షణ కవచంగా ఉంటుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కట్టంగూర్ తాసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆధార్ కార్డులాగే రైతులకు భూ భారతి కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధుల ప్రమేయంతో తాసీల్దార్ కార్యాలయాల్లో భూ సమస్యల పరిష్కారంలో నిజమైన రైతులకు అన్యాయం జరుగుతుందని, అలా జరుగకుండా రెవెన్యూ అధికారులు చూసుకోవాలన్నారు. అనంతరం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. తప్పులు జరిగితే ఉద్యోగం నుంచి అధికారుల డిస్మిస్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా ప్రతి రైతుకు మేలు జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు అధికార వికేంద్రీకరణ జరుగుతుందన్నారు. భూ భారతిలో అనుభవదారునికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో తలెత్తిన భూ సమస్యలను పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఇందులో తప్పులు జరిగితే సంబంధిత అధికారులను ఉద్యోగం నుంచి తొలగించడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ యారాల అశోక్ రెడ్డి, తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, వ్యవసాయ అధికారి గిరిప్రసాద్, డిప్యూటీ తాసీల్దార్ సుకన్య, అర్ఐ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మా, మాజీ ఎంపీపీలు కొండ లింగస్వామి, రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, నాయకులు అయితగోని నారాయణ, అయితగోని నర్సింహ్మా, పెద్ది సుక్కయ్య, గడుసు శంకర్ రెడ్డి, గద్దపాటి దానయ్య, ముక్కాముల శేఖర్, పెద్ది యాదగిరి, మిట్టపల్లి శివ, మర్రి రాజు, పులిగిల్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో
# మద్దతు ధరకు అమ్ముకోవాలి




# నవభూమి



## నల్లగొండ
అనుబంధం

24 ఏప్రిల్,2025 గురువారం పేజీలు:4


www.epaper.navabhoomi.in


## రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో
# పాలన చేస్తుంది

- బిజెపి నల్లగొండ పార్లమెంట్ కేంద్ర సంక్షేమ పథకాల
- పర్యవేక్షణ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు



**కోదాడ ఏప్రిల్ 23(నవభూమి ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో పాలన చేస్తుందనీ బిజెపి నల్లగొండ పార్లమెంట్ కేంద్ర సంక్షేమ పథకాల పర్యవేక్షణ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా బీజేపీ బృందం వాయిల శింగవరం, త్రిపురవరం, కొత్త గోల్ తండా , అమీనా బాద్ , గొండ్రియాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించటం జరిగిందన్నారు .ప్రధానంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రబీ వరి దాన్యం అమ్మకానికి తీసుకురాకపోవటానికి అనేక కారణాలు ఉన్నాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం తేమ విషయంలో , తాలు ఉన్నదని అనేక సాకులతోని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇదే ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అదే మిల్లరు దిగుమతి చేసుకొని వెంటనే డబ్బులు చెల్లిస్తున్నారని తెలియజేశారు. వివిధ సమస్యలతో ఇబ్బందిపడి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మితే నగదు చెల్లింపు విషయం కానీ బిల్లింగ్ విషయంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతు బయట మార్కెట్ కన్నా ఐకెపి సెంటర్ల లో అమ్మితే అదనంగా 500 రూపాయలు సన్న రకాలకు బోనస్ ఇస్తామని చెప్పినా అమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి జరిగేది మరొకటని విమర్శించారు. ఈ రోజున రాష్ట్రవ్యాప్తంగా గత సంవత్సరంన్నర నుండి అకాల వర్షాలు కురిసి చేతి కి వచ్చిన పంట నష్ట పోయినారని రాష్ట్ర ప్రభుత్వము గతంలో రాష్ట్రాన్ని పాలించిన పార్టీ కూడా ఈ విధంగానే రైతు విషయాలలో వారికి వారి పంటకు బీమా సౌకర్యంలో మొండివైఖరి అవలంబించడం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయకపోవటం వలన ఈ రోజున రాష్ట్రంలో అనేక రకాలుగా రైతు పంట నష్టపోవడం జరుగుతుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎడ్లపల్లి వెంకట నరసయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మునగాల శ్రీనివాసరావు, బీజేపీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు యడ్లపల్లి రామారావు, ఎస్కె యాకూబ్ ,శీలం సైదులు, శివరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్‌లో నాలుగో ర్యాంకు సాధించిన వంశీని సన్మానించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 23:-** మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వి మోడల్ హై స్కూల్ నర్సరీ నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థి కుమ్మరి వంశీ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో 992 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించగా బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వంశీని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ వంశీ ఇంకా చదువులో రాణించాలని, విజయానికి సహకరించిన పాఠశాల బృందానికి, వంశీకి, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్ మాట్లాడుతూ ఎస్వి మోడల్ హై స్కూల్లో చదువుకున్న విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు, బ్యాంకు ఉద్యోగాలు, పోస్టలు డిపార్ట్మెంట్లో ఉద్యోగాలు, వివిధ రంగాలలో మంచి ఉద్యోగాలు సాధించి మంచి పేరు సంపాదించుకుంటున్నారు. విద్యార్థుల విజయాలకి తో లద్పడుతున్న పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐపిసి డైమండ్ మాశెట్టి శ్రీనివాస్, పాఠశాల డైరెక్టర్ ఓరుగంటి విశాలాక్ష్మి, ఇంచార్జ్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

## 25న భూ భారతిసదస్సు

### లక్ష్మీపురంలో ఇళ్ల స్థలాల పంపిణీ

### తహసీల్దార్ హరిబాబు



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 23:-** మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వి గార్డెన్స్ లో మిర్యాలగూడ మండలం, పట్టణ స్థాయి భూ భారతి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ ఎన్.హరిబాబు బుధవారం విలేఖరులకు తెలిపారు. సదస్సులో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ పాల్గొంటారని తెలిపారు. భూభారతి గురించి అధికారులు పూర్తి స్థాయిలో వివరిస్తారని తెలిపారు. మిర్యాలగూడ పట్టణం, మండలానికి చెందిన రైతులు, రైతు సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా సదస్సుకు ముందు ప్రజాపాలంలో ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామస్థులకు ఇంటి స్థలాల పంపిణీ ఉంటుందన్నారు. లక్ష్మీపురంలో దారిద్ర్య రేఖకు దిగువనున్న 60 మందికి ఇళ్ల స్థలాల పట్టాలను ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు పంపిణీ చేస్తారని తెలిపారు. ఇదేరోజు అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లో భూభారతి ఉంటుందని అధికారులు తెలిపారు.

## టూరిస్టులపై ఉగ్రవాద దాడి పిరికిపంద చర్య : దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి

**కొల్లాపూర్, నవభూమి :** జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని పహాల్గాం ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని పిరికిపంద చర్యగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘు వర్ధన్ రెడ్డి అభివర్ణించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు దేశ విచ్చిన్నం కోసం ఉగ్రవాదులు కుట్రపడినట్లు వెల్లడించారు. టూరిస్ట్ ప్రదేశమైన పహాల్గంలో ఉగ్రవాద దాడులలో 27 మంది టూరిస్టులు మృత్యువాత పడ్డారని, ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన టూరిస్టులకు వారి కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్లిష్టమైన ఈ స్థితిలో పార్టీలకతీతంగా ఉగ్రదాడిని ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రవాదులు తమ దాడితో టూరిస్ట్ ల ప్రాణాలు తీయడంతో పాటు జమ్ము కాశ్మీర్ లోని టూరిజం పై ఆధారపడి జీవిస్తున్న వారి ఉపాధిని దెబ్బ కొట్టారన్నారు. ఉగ్రవాద మూలాలను పూర్తిగా నాశనం చేయాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. 370 ఆర్టికల్ రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్లో ఇప్పుడిప్పుడే శాంతిభద్రతలు కుదుట పడుతున్న వేళ ఉగ్రవాద దాడులు జరగడం విచారకరమన్నారు. నిరాయుధులైన సామాన్యులను చంపడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలలో

# మద్దతు ధరకు అమ్ముకోవాలి

- దంతూరులోధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి
- చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య
- రైతుల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 23** రైతుల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో బుధవారం జూలూరు పి ఎస్ పి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జూలూరు చైర్మన్ అందెల లింగం యాదవ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ధాన్యం తెచ్చి తమ పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలని ఆయన తెలిపారు. పోచంపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో దంతూరు,భీమనపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలనే వినియోగించుకుని మద్దతు ధర పొందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్,భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేణిగుంట లాలయ్య యాదవ్, మద్ది అంజిరెడ్డి, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురవి వెంకటేష్ గౌడ్ ,మరి రాజిరెడ్డి, జూలూరు పిఎసిఎస్ డైరెక్టర్లు దుర్గం శ్రీశైలం, పాముకుంట్ల కిషన్, మరి కుక్క పెంటయ్య , పోచంపల్లి పిఎసిఎస్ డైరెక్టర్లు కంబాలపల్లి సత్తయ్య, మద్ది అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోదాసు చిన్న ఈదయ్య, నాయకులు కంటేలింగస్వామి యాదవ్, మా కోలు శ్రీనివాస్ యాదవ్, పాక జంగయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

### వేసవి సెలవులలో ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాలల

# బలోపేతానికి బడిబాట చేపట్టాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 23:-** వేసవి సెలవుల్లోనూ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా బడిబాట పట్టాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో బుధవారం వర్చువల్ (జూమ్ )మీటింగ్లో మాట్లాడుతూ ప్రభుత్వం బడిబాట షెడ్యూల్ ఇవ్వనప్పటికీ గత వారం రోజులుగా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా గ్రామాలలో ఇల్లిల్లు తిరుగుతూ తల్లిదండ్రులను ఒప్పించి నమోదు చేయిస్తున్నందున ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అంగన్వాడిల నుండి ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థుల జాబితా సేకరించి ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఉన్నత పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులందరూ బాధ్యత వహించాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ బృందాలుగా ఏర్పడి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తున్ సదుపాయాలు ఆధుని వసతులు డిజిటల్ తరగతులు, కంప్యూటర్ ల్యాబ్లను వివరించి నమోదు చేయించాలని పేర్కొన్నారు. జూన్ మాసంలో ప్రభుత్వం ద్వారా అధికారికంగా నిర్వహించబడే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ అందరూ ఉపాధ్యాయులతో మమేకమై పాఠశాలల బలోపేతానికి చేయూతనందిస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని 29 ఉన్నత పాఠశాలలో సాయంత్రం పూట అదనపు తరగతులు నిర్వహించుటకు దాతల సహకారంతో వాలంటీర్లను ఏర్పాటు చేసి విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి తోడ్పాటునందిస్తానన్నారు. నిరుపేద అట్టడుగు వర్గాల విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని ఉపాధ్యాయులందరూ ఉద్యోగ బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతగా స్వీకరించి వారి జీవితాలలో వెలుగులు నింపాలని ఉన్నత ప్రమాణాలతో విద్యనందించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తయారు చేయాలని అదే బిఎల్ఆర్ ఆకాంక్ష అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు ఎం బాలాజీనాయక్, బుక్య లక్ష్మణ్ నాయక్, వరలక్ష్మి, వెంకటమ్మ పాల్గొన్నారు.

## అప్పంపల్లిలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

**మరికల్ నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తామని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అప్పంపల్లి గ్రామంలో బాలన్నగారి రాంరెడ్డి- సత్యమ్మల జ్ఞాపకార్థం మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న అంబలి కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.జై భీమ్, జై బాపు కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సన్నబియ్యం రైతుబంధు, రైతుభరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్,ఉచిత బస్సు,తదితర సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం అప్పంపల్లి గ్రామంలో జై భీమ్,జై బాపు కార్యక్రమ ఉద్దేశాలను కార్యకర్తలకు వివరించారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. తీవ్రవాదుల దాడిని ఖండించిన ఎమ్మెల్యే..జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహాల్గాం లో టూరిస్టులపై టెర్రరిస్టులు దాడి చేయడం హేయమైన చర్యగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ దాడిని పార్టీలకు అతీతంగా ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరన్న, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, బాలన్నగారి మోహన్ రెడ్డి, ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై. వెంకట్రాంరెడ్డి నారాయణరెడ్డి, కృష్ణయ్య, వినీతమ్మ, నారాయణ, పాండు రెడ్డి, సత్యన్నారాయణ, రామకృష్ణ, పాల్గొన్నారు.

# అంగన్వాడి పిల్లలకు ఎండదెబ్బకు గురి కాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 23:-** మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడిల పిల్లలు, ఈ టీచర్లు, ఆయాలకు వేసవిలో ఎండ దెబ్బకు గురి కాకుండ ఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్నామని ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత తెలిపారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ వచ్చిన ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆయా అంగన్వాడిలకు అందజేసినట్లు ఆమె తెలిపారు. పిల్లలకు ఎలా అందించాలనే విషయంలో అవగాహన కల్పించామన్నారు. మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలో 16 అంగన్వాడి టీచర్స్ పోస్టులు, 60 హెల్పర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని దుబ్బతండా, సుబ్బారెడ్డిగూడెం - 2, తులసి తండా - 2, చక్రాంతండా, ఉట్ల పల్లి - 1, భళ్ళునాయక తండా, ఎర్రావులపాడు, రాయినిపాలెం - 2, కేష్యతండ, పచారీగడ్డ, పొట్టేగానితండా, జాగ్రాంతండా,లక్ష్మీపురం, లోత్యతండా, మిర్యాలగూడ పట్టణంలో సీతారాంపురం -2, బంగారిగడ్డ- 1ఖాళీగా ఉన్నాయన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల విషయాన్ని ఉన్నత అధికారుల నివేదించామని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్ణయిస్తుందని ఆమె తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి



**పెన్‌పహాడ్, ప్రతినిధి ఏప్రిల్ 23( నవభూమి)** మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చెన్ను మోహన్ రెడ్డి, చెన్ను ప్రభాకర్ రెడ్డి తండ్రిగారైన చెన్ను మల్లారెడ్డి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి చెన్ను మల్లారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి తదుపరి అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండేటి వీరారెడ్డి తల్లి గారైన కొండేటి గోపమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. కొండేటి గోపమ్మ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు మాజీ మంత్రి శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, పిఎసిఎస్ చైర్మన్లు నాతాల జానకిరామ్ రెడ్డి, వెన్న సీతారాం రెడ్డి,మాజీ సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, మామిడి జానకిరాములు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్)- భూమి హక్కుల

# రికార్డు భూ భారతి

**తహసీల్దార్ హరిబాబు**

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 23:-** భూమిపై ఎవరికి, ఎలాంటి హక్కులు ఉన్నాయో తెలిపే రికార్డు భూభారతి అని మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు అన్నారు. భూ భారతి గురించి ఆయనను అడగ్గా వివరిస్తూ గ్రామాల వారీగా, ఆ గ్రామంలో ఉన్న భూమి యజమానులు, వారు కలిగి ఉన్న భూమి వివరాలను తెలిపే రికార్డు ఇదన్నారు.ఆర్ఓఆర్ లో తప్పుల సవరణ (సెక్షన్ 4, రూల్ 4 %డ% షెడ్యూల్ ఏ):హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారి, జిల్లా కలెక్టర్లు దరఖాస్తులు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారన్నారు.వీరు తీసుకున్న నిర్ణయంపై అభ్యంతరాలు ఉంటే జిల్లా కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ దాఖలు చేసుకోవచ్చు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ అండ్ మ్యుటేషన్ (సెక్షన్ 5, రూల్ 5 అండ్ షెడ్యూల్ - బి):కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగపంపకాల ద్వారా భూమి పై హక్కులు సంక్రమిస్తే తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసే, హక్కుల రికార్డులో మార్పులు చేసి, పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేస్తారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఒకే రోజు జరిగిపోతుందన్నారు.రికార్డులలోని వివరాలతో డాక్యుమెంట్ లోని వివరాలు సరిపోలి, రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న భూమి నిషేధిత జాబితాలో లేకుండా ఉండి, పిఓటి, ఎల్టిఆర్, అమలులో ఉన్న ఇతర చట్టాలను ఉల్లంఘించ కుండా ఉన్నట్లయితే తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు.మ్యుటేషన్ పై అభ్యంతరాలు ఉంటే రెవిన్యూ డివిజనల్ అధికారికి, ఆపై జిల్లా కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చు వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ (సెక్షన్ 7, రూల్ 7 %డ% షెడ్యూల్ బి): వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమి పై హక్కులు సంక్రమిస్తే తహసీల్దార్ విచారణ చేసి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేస్తారు. నిర్ణీత వ్యవధిలో తహసీల్దార్ మ్యుటేషన్ చెయ్యకపోతే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరిగిపోతుంది పాత పాసుపుస్తకం ఉంటే అందులో నమోదు చెయ్యడం లేదా కొత్త పాసుపుస్తకం జారీ చెయ్యడం చేస్తారన్నారు. తహసిల్దార్ ముప్పై రోజులలోగా విచారణ చేసి దరఖాస్తుపై నిర్ణయం తీసుకోవాలి. ఒకవేళ అలా నిర్దేశిత కాలంలో నిర్ణయం తీసుకోకుంటే దరఖాస్తుదారుని పేరు రికార్డులో ఆటోమాటిక్ గా మ్యుటేషన్ అవుతుంది. దరఖాస్తుదారునికి పాత పాసుపుస్తకం ఉంటే అందులో నమోదు చెయ్యడం లేదా కొత్త పాసుపుస్తకం జారీ



చేస్తారన్నారు.మ్యుటేషన్ పై అభ్యంతరాలు ఉంటే రెవిన్యూ డివిజనల్ అధికారికి, ఆపై జిల్లా కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చన్నారు.ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్ (సెక్షన్ 8, రూల్ 8 అండ్ షెడ్యూల్ బి):సివిల్ లేదా రెవిన్యూ కోర్టు తీర్పు, లోక్ అదాలత్ అవార్డు, అసైన్మెంట్ పట్టా, 38 ఈ సర్టిఫికెట్, 13బి సర్టిఫికెట్, ఓఆర్సి సేల్ సర్టిఫికెట్ మొదలగు వాటి ద్వారా హక్కులు సంక్రమిస్తే ఆర్డీఓకు దరఖాస్తు చేసుకుంటే హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టాదారు పాసు పుస్తకం జారీ చేస్తారన్నారు.రెవిన్యూ డివిజనల్ అధికారి విచారణ చేసి దరఖాస్తుపై నిర్ణయం తీసుకోవాలన్నారు.హక్కుల రికార్డులో మార్పులు చేసి ధరఖాస్తుదారునికి పాత పాసుపుస్తకం ఉంటే అందులో నమోదు చెయ్యడం లేదా కొత్త పాసుపుస్తకం జారీ చేస్తారన్నారు.రెవిన్యూ డివిజనల్ అధికారి నిర్ణయంపై అభ్యంతరాలు ఉంటే జిల్లా కలెక్టర్ కు, ఆపై భూమి ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చన్నారు.

సాదా బైనామాల క్రమబద్ధీకరణ (సెక్షన్ 6 %డ% రూల్ 6) :2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గత 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12-10-2020 నుండి 10-11-2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం సన్న, చిన్నకారు రైతులు పెట్టుకున్న దరఖాస్తుల పై ఆర్డీఓలు విచారణ చేసి అర్హత ఉన్న వారినుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారు. హక్కుల రికార్డులో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకం ఇస్తారన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాలు (సెక్షన్ 10, రూల్ 10 %డ% షెడ్యూల్ - బి):భూ భారతి హక్కుల రికార్డులో నమోదు అయ్యి ఉన్న అందరికి తనంత తానుగా కానీ, భూ యాజమాని దరఖాస్తు చేస్తే కానీ రికార్డులు పరిశీలించి 300 రూపాయల ఫీజు వసూలు చేసి పాసుపుస్తకం జారీ చేస్తారన్నారు.హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సుడ్ సర్వేయర్ తో తన భూమి సర్వే చేయించుకుని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చేసిన తరువాత తహసీల్దార్ పాసుపుస్తకంలో సర్వే మ్యాప్ ను ఉంచుతారన్నారు.ఎవరైనా పాసుపుస్తకంలోని వివరాలు, హక్కుల రికార్డుతో సరిపోలడం లేదని దరఖాస్తు చేస్తే తహసీల్దార్ పరిశీలించి సరి చేస్తారన్నారు.తహసీల్దార్ నిర్ణయంపై అభ్యంతరాలు ఉంటే రెవిన్యూ డివిజనల్ అధికారికి, ఆపై జిల్లా కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చన్నారు.రివిజన్ అధికారాలు (సెక్షన్ 16 %డ% రూల్ 15): మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే, వాటిని రద్దు చెయ్యమని ఎవరైనా భూ పరిపాలన ప్రధాన కమీషనర్ కు దరఖాస్తు చెయ్యవచ్చన్నారు.భూ పరిపాలన ప్రధాన కమీషనర్ తనంత తానుగా కూడా చర్యలు తీసుకోవచ్చునన్నారు.భూధార్ కార్డు (సెక్షన్ 9 %డ% రూల్ 9):డిజిటల్ ఇండియా భూమి రికార్డుల ఆధునీకరణ పథకం లో భాగంగా ప్రతి భూకమతానికి ప్రత్యేక గుర్తింపు సెంఖ్య (యూఎల్ పిన్, భూ ఆధార్, భూదార్) ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో భూధార్ ఇచ్చే కార్యక్రమం మొదలు అయ్యిందన్నారు.భూ భారతి చట్టంలో ప్రతి భూకమతానికి భూధార్ సంఖ్య ఇచ్చి ప్రతి భూయజమానికి భూములను సర్వే చేయకముందు తాత్కాలిక భూధార్, సర్వే చేసిన తరువాత శాశ్వత భూధార్ ఇవ్వడానికి నియమాలు ఉన్నాయన్నారు.గ్రామ రెవిన్యూ రికార్డులు (సెక్షన్ 13 %డ% రూల్ 12):గ్రామ పహాణీ, ల్రప్రభుత్వ భూముల రిజిస్టర్, మార్పుల రిజిస్టర్, నీటి వనరుల రిజిస్టర్ లను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.భూమి హక్కుల రికార్డులోని వివరాలను రికార్డులో ఆన్లైన్ ద్వారా పొందుపరుస్తారు. మ్యుటేషన్ జరిగిన ప్రతి సారి ఆన్లైన్ లో గ్రామ లెక్కలలో మార్పులు జరుగుతాయన్నారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న గ్రామ రెవిన్యూ రికార్డులను ప్రింట్ తీసి భద్రపరు స్తారన్నారు. రికార్డుల నకలు పొందడం ఎలా? (సెక్షన్ 12, రూల్ 11) భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు.ధరణి చట్టంలో ఎవరైనా తమ రికార్డులను కనిపించకుండా చేసుకునేలా అవకాశం ఉండేదన్నారు. భూ భారతిలో హక్కుల పూర్తి రికార్డు పారదర్శకంగా అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చెయ్యాలి. తహసీల్దారు సర్టిఫేడ్ కాపీ జారీ చేస్తారనన్నారు.

# బీసీ గురుకుల ఇంటర్ సీనియర్ బైపిసి విద్యార్థిని అఖిలకు స్టేట్ 4వ ర్యాంక్

◆ జూనియర్ ఎంపీసీలో నవ్యశ్రీకి స్టేట్ 2వర్యాంక్ ◆ ప్రతిభ కనబరిచిన గురుకుల కళాశాల విద్యార్థినిలు

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 23:-** మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో నడుస్తున్న దామరచర్ల తుమ్మడం బీసీ గురుకులాల కళాశాల విద్యార్థినిలు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.ఉమాదేవి తెలిపారు. బీసీ గురుకుల కళాశాలలో ఇంటర్ 82 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. తుమ్మడం కళాశాల విద్యార్థిని జటావత్ అఖిల సీనియర్ బైపిసి విభాగంలో 1000 మార్కుల గాను 992 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు సాధించారని ఆమె తెలిపారు. దామరచర్ల కళాశాల విద్యార్థిని కె.నవ్యశ్రీ ఎంపీసీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో 467/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకును సాధింవారన్నారు. సీనియర్ బైపీసీలో 981 కే.గౌతమి 981 మార్కులు, ఎం.పూజిత 971 మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఎంపీసీలో బి.హన్సిక 986 మార్కులు, సీనియర్ ఎంపీసీ విభాగంలో కే.రేవతి 986 మార్కులు సాధించగా,ఇంటర్ సీనియర్ సిఈసి విభాగంలో కే.మల్లిక 910 మార్కులు సాధించారని, విద్యార్థినులు తమ విభాగాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించారని ఆమె తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థినిలను అభినందించారు.



# పహల్గాం ఘటన హీనమైన చర్య

## పాకిస్తాన్ జెండాలు తగలబెట్టిన బిజెపి నాయకులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 23** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో బుధవారం బిజెపి ఆధ్వర్యంలో నిన్న కాశ్మీర్ పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు భారతీయులను అత్యంత దారుణంగా కాల్చి చంపేసిన ఘటన నిరసనగా స్థానిక నేతాజీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు ఈ సందర్భంగా పాకిస్తాన్ జెండాను తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పట్టణ శాఖ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ భారతదేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళుతున్న నేపథ్యంలో ఓర్చుకోలేని పాకిస్తాన్ ఉగ్రవాదులు ఇలా దేశ ఐక్యతను విచ్చిన్నం చేయడానికి చేసిన ఘటన క్షమించరానిదని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావతం కాకుండా దోషులను నిర్దాక్షకం శిక్షించాలని వారు డిమాండ్ చేశారు అనంతరం పుల్గంలో ఉగ్రవాది ఘటనలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, సీనియర్ నాయకులు రచ్చ సత్యనారాయణ, తండా రమేష్, వంగూరి రాజు, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శిలు బైరు వెంకటేష్, గొలనుకొండ ప్రభాకర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, యువజన నాయకులు మూటపురం రవి, చిటుకుల అంబదాస్, కొండ నరేందర్, చెరుకు రాజు, నవీన్ సిద్దు తదితరులు ఉన్నారు

# మహిళలు అన్నింటా రాణించాలి

## ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ మమత

**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 23:-** అన్నిరంగాల్లో మహిళలు రాణించాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని ఇస్లాంపుర సెక్టార్ సుందర్ నగర్ లో బుధవారం మహిళలకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందజలో ఉండాలని ఆడ మగ పిల్లలను సమానంగా చూడాలని లింగ నిర్ధారణ పరీక్షలు నిర్మూలించాలని అలాంటి చర్యలకు పాల్పడినవారికి చట్టపర చర్యలు తీసుకుంటారన్నారు. అలాగే బాల్యవివాహాలు చేయకూడదన్నారు. అమ్మాయి వయస్సు 18 సంవత్సరాలు, అబ్బాయికి 21సంవత్సరాలు నిండిన వారికి వివాహాలు చేయాలని కోరారు. బాల్యవివాహాలు చేస్తే జరుగు అనర్థాలగురించి వివరిస్తూ మహిళలకు ఏమైనా అనుకోని సంఘటనలు ఎదురైతే భయభ్రాంతులకు గురికాకుండా టోల్ ఫ్రీ నెంబర్ 181కు పిల్లలకు ఏమైనా ఆపద వాటిల్లినచో 1098 కి కాల్ చేసి తెలపాలన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్సియల్ లిట్రసి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు ఆర్థికాభివృద్ధిని కలిగివుండాలన్నారు. ప్రభుత్వం అందించే స్కీమ్స్, సబ్సిడీ రుణాల అవకాశాలను వినియోగించుకొని సాధికారత వైపుగా మహిళలు ముందుకువెళ్లాలని, ప్రతి మహిళ తనకంటూ ఒక గుర్తింపును సాధించాలని తెలిపారు. సెక్టార్ సూపర్వైజర్ నాగమణి, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత,అంగన్వాడి టీచర్స్ పద్మ, శ్రీదేవి, సరిత ఝాన్సీ అంగన్వాడీ హెల్పర్స్ గర్భవతులు బాలింతలు, కిశోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు



# తేమ శాతం రాగానే కొనుగోలు జరగాలి

## అకాల వర్షాలకి తగుజాగ్రత్తలు తీసుకోవాలి

## నెల్లుట్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్23** లింగాల ఘనపూర్ మండలంలోని నెల్లుట్ల ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ పరిశీలించి సంబంధిత ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అకాలవర్షాల నేపథ్యంలో రైతులు కళ్లాల్లోని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలులతో ధాన్యం ఎగిరిపోకుండా టార్పాలిన్లను పకడ్బందీగా ధాన్యం కుప్పలపై కప్పాలని సూచించారు. నిర్దిష్ట తేమ శాతం రాగానే కొనుగోళ్లు పూర్తిచేసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. అలాగే సరిపడా టార్పాలిన్లు అందుబాటులో పెట్టుకోవాలని కొనుగోలు వివరాలు ఓపీఎంఎస్లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈపర్యవేక్షణలో ఆర్డీఓ గోపీరామ్ మండల తహసీల్దార్ రవీందర్ ఐకేపీ నిర్వాహకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు : ఎమ్మెల్యే వీరేశం

**కట్టంగూర్, ఏప్రిల్ 23 :** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి బుధవారం కట్టంగూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేరబోతుందని, ఇళ్ల స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు విడుతలుగా రూ. 5 లక్షలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ యారాల అశోక్ రెడ్డి, హౌసింగ్ డీఈ రామకృష్ణారెడ్డి. మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్ రావు, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాశ్‌రావు, ఎంపీఓ చింతమల్ల చలపతి, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మా, మాజీ ఎంపీపీలు కొండ లింగస్వామి, నాయకులు ఐతగోని నారాయణ, పెద్ది సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, మాద లింగస్వామి, మిట్టపల్లి శివ, బూరుగు శ్రీను, దార భిక్షం, పెద్ది యాదగి ఐతగోపి నర్సింహ్మా, చౌగోని సాయిలు పాల్గొన్నారు.



# 'సకల సౌకర్యాలతో ప్రభుత్వ బడి ఉండగా.. ప్రైవేట్ ఎందుకు దండగా'




**మునుగోడు, నవభూమి :** బడిబాట ముందుస్తు కార్యక్రమంలో భాగంగా మన ఊరి బడిలోనే మన పిల్లలను చేర్పించండి-ప్రైవేట్ పాఠశాలల ఫీజులు భారం తగ్గించుకోండి అనే నినాదంతో మునుగోడు మండలం పలివెల గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపించి ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడొద్దని తల్లిదండ్రులకు సూచించారు. మన గ్రామంలోనే సకల సౌకర్యాలతో ప్రభుత్వ బడి ఉండగా, అనేకమందికి ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారని, గ్రామస్తులంతా ఒకటై కట్టడి చేయాలన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం స్వచ్ఛంద సంస్థల ప్రోత్సాహంతో 50 మంది విద్యార్థులకు సైకిల్స్ ఇప్పిచ్చినట్లు తెలిపారు. రవాణా సదుపాయం కింద 80 మంది విద్యార్థులకు ఒక్కొక్కరి రూ. 4,800 ప్రభుత్వం నుంచి ఇప్పించినట్లు చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రతి విద్యార్థి రూ. 6 వేలు ఇప్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులను సత్ప్రవర్తనలో నడిపించడానికి పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పాఠశాలలో దాదాపు 30 కంప్యూటర్లు ఉన్నాయని, విద్యార్థులకు కంప్యూటర్ విద్య కూడా నేర్పుతున్నట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి స్కీమ్ లో భాగంగా విద్యార్థులకు చారిత్రక ప్రదేశాలను చూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పెరిక నరసింహ, ఉయ్యాల యాదయ్య, విలియం రాజు, గేర నరసింహ, వెంకన్న, రాఘవేంద్ర, అంజిలమ్మ, కవిత, సావిత్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పండ్ల వ్యాపారులకు వడ్డీలేని రుణాలు అందజేత

**కోదాడ నవభూమి :** పండ్ల వ్యాపారస్తులు అందరూ ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆ సంఘం కోదాడ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ షేక్ షమ్మీ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో సంఘం గౌరవ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్‌తో కలిసి సంఘ సంక్షేమ నిధి నుండి సభ్యులకు వడ్డీ లేని రుణాలను అందజేసి మాట్లాడారు. పండ్ల వ్యాపారస్తులు అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని ఆర్థికంగా నష్టపోకుండా సంఘం అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలను సకాలంలో చెల్లించి మరింత మందికి అవకాశం కల్పించే విధంగా సంఘ సభ్యులు అందరూ సహకరించి, సంఘ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, జానీ, జిలాని, సలీమా, శేషు,నరసింహారావు, కరుణ పాల్గొన్నారు.

